# 227 సాయినాథ్ సొసైటీ అధ్యక్షుడిపై.. విచారణకి ఆదేశం..


ప్రభుత్వ భూమిని అమేస్తున్నారు..!
ముహూర్తం ఖరారు..
పెన్ పవర్ 24-06-2021 TELANGANA MAIN & TAB - 24 Jun 2021 - Page 1
www.penpower.in


12 పెన్ పవర్ 24 గురువారం, జూన్ 2021
ప్రభుత్వ భూమిని అమేస్తున్నారు..


పెన్ పవర్ తెలంగాణ రౌండప్
ప్రభుత్వ భూములు.. అ'మ్మే'శారు'..


2 పెన్ పవర్ 1 గురువారం, జూలై 2021
ప్రభుత్వ భూములు..అ'మ్మే'శారు'..




-

అసలు సభ్యత్వమే లేని వ్యక్తికి, సభ్యత్వం సృష్టించి, ఖరీదైన కబ్జాలకు ఘనుడిగా భావించిన కొందరు అధ్యక్షుడిగా నియమించినట్లు స్పష్టమవుతుంది.. ప్రభుత్వ భూమిని గెలవడానికి..! అదే ప్రభుత్వ స్థలం విక్రయించేందుకు..! బొడ్డు రవిశంకర్ అధ్యక్షుడి హొదాలో బరితెగించి ప్రభుత్వం స్థలాన్ని ఏకంగా రిజిస్ట్రేషన్‌లు చేస్తుంటే స్థానిక రెవెన్యూ అధికారులు, జిల్లా అధికార యంత్రాంగం ఏం చేస్తుంది..? పత్రికల్లో వస్తేగాని..! ఫిర్యాదులు చేస్తేగాని..! చర్యలు తీసుకోరా..? కోట్లు విలువచేసే ప్రభుత్వ భూమి కబ్జాలపై ఇంత నిర్లక్ష్యమా..? అంటూ విమర్శలు లేకపోలేదు.. ఏదిఏమైనప్పటికీ మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) విజయేందర్ రెడ్డి స్పందించి, విచారణకు ఆదేశించడంపై..! పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు..


పెన్ పవర్
2 తెలంగాణ రౌండప్ TELANGANA ROUNDUP పెన్ పవర్ 22 సోమవారం, జనవరి 2024
కోర్టు ఖర్చుల కోసం..! 227 ప్రభుత్వ భూమి విక్రయం..!!


పెన్ పవర్
SRI SAINATH CO-OPERATIVE HOUSING SOCIETY LTD.
పెన్ పవర్ తెలంగాణ రౌండప్
కోర్టు ఖర్చుల కోసం..!
227 ప్రభుత్వ భూమి విక్రయం..!!

మొదటి పేజి తరువాయి





మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ గండిమైసమ్మ మండలం, బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమి గత ఇరవై సంవత్సరాలుగా హైకోర్టు పరిధిలోనే ఉన్నప్పటికీ.. కబ్జాదారులు బరితెగించి వ్యవహరిస్తున్నారు.. హైకోర్టు ఖర్చుల కోసమని, 2021 జూన్ 30న సాయినాథ్ సొసైటీ అధ్యక్షుడు బొడ్డు రవిశంకర్ వేలంపాటకిహోపేపర్ ప్రకటనతో ప్లాట్‌లు విక్రయించేందుకు సిద్ధం కాగా..! పెన్ పవర్ దినపత్రిక వార్తా కథనాలతో నాడు వేలంపాట నిలిచిపోయింది.. అయితే దాదాపు రెండేళ్ళకు మళ్ళీ "2024 జనవరి 8న" బొడ్డు రవిశంకర్ ఐదు ప్లాట్‌లలో నాలుగు 331, 332, 333, 334 ప్లాట్‌లు మేడ్చల్ సబ్ రిజిస్టార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయడం విశేషం.. ఈ వ్యవహారంపై "పెన్ పవర్" దినపత్రికలో "ఈనెల 17న 227 ప్రభుత్వ భూమిలో నిరంతర రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియ" అన్న కథనంతో మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్పందించారు.. వెంటనే మల్కాజిగిరి ఆర్డీవో శ్యామ్‌ప్రకాష్‌ను విచారణకి ఆదేశించారు.. కోర్టు కేసులో ఉన్న సర్వే నెం.227 ప్రభుత్వ భూమిలోని ప్లాట్‌లను విక్రయించిన అధ్యక్షుడు బొడ్డు రవిశంకర్‌పై విచారణ జరిపి నివేదిక పంపించి చర్యలు చేపట్టాలని ఆర్డీవోను ఆదేశించినట్లు "పెన్ పవర్ ప్రతినిధితో" మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తెలిపారు..

## అప్పుడు కోర్టు ఖర్చులు..? ఇప్పుడు కలెక్టరేట్ ఖర్చులు..?

బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమిలోని సాయినాథ్ సొసైటీ అధ్యక్షుడు బొడ్డు రవిశంకర్‌కి 2020 డిసెంబర్ 28 వరకు సొసైటీ సభ్యత్వమే లేదని పెన్ పవర్ వద్ద పూర్తి ఆధారాలు ఉన్నాయి.. అయినప్పటికీ ఓ ప్రజాప్రతినిధి అండతో 2021 మార్చి 15, 16 తేదీల్లో పక్కా పథకం ప్రకారం ఏకంగా అధ్యక్షుడు అయ్యే విధంగా చక్రం తిప్పాడు.. అదికూడా అపోజిషన్ అభ్యర్థిని విత్‌డ్రా చేయించి ఏకగ్రీవంగా అధ్యక్షుడిని చేయడంలో సిఫార్సుల ప్రజాప్రతినిధి హస్తం ఉన్నట్టు ఆరోపణలు వచ్చాయి.. అధ్యక్షుడు అయిన మరో మూడు నెలల వ్యవధిలో, హైకోర్టు కేసులో ఉందన్న అవగాహన కూడా లేకుండా..! కోర్టు ఖర్చుల కోసం అంటూ ప్లాట్‌ల వేలంపాటకి గాను, 2021 జూన్ 23న ఓ ప్రముఖ తెలుగు దినపత్రికలో బహిరంగంగానే ప్రకటన జారీచేశారు.. అప్పుడు పెన్ పవర్ దినపత్రిక కథనంతో వేలంపాట విఫలమైంది.. నాడు వేలం పాట నిలిచిపోయిన ప్లాట్‌లను 2024 జనవరి 8న బొడ్డు రవిశంకర్ రిజిస్ట్రేషన్‌లు చేసి తన ఆశయాన్ని నెరవేర్చుకున్నాడు..ఆ డబ్బుతో ఎట్టకేలకు కేసును కలెక్టరేట్‌కి వచ్చేవిందంగా కృషిచేసినట్లు సభ్యులు చెబుతున్నదే.. తాజాగా మళ్ళీ మరో రెండు ప్లాట్‌లు విక్రయించేందుకు సిద్దమైనట్లు సమాచారం.. కానీ ఈసారి కలెక్టరేట్ ఖర్చులుగా పేర్కొంటున్నట్లు సాయినాథ్ సొసైటీ సభ్యులు చెపుతున్నదే.. అయితే అధ్యక్షుడు తన స్వార్ధం కోసం ప్లాట్‌లు విక్రయిస్తూ "కోర్టు ఖర్చులు-కలెక్టరేట్ ఖర్చులు" నెపంతో సొసైటీ ప్లాట్‌ల విక్రయానికి పాల్పడుతున్మట్లు సాయినాథ్ సొసైటీ సభ్యులు ఆరోపిస్తున్నారు..

# గ్రామ సభలో పాల్గొన్న.. అదనపు కలెక్టర్..

## సంక్షేమ పథకాల అమలులో భాగంగా కీసర మండలంలో పాల్గొన్న జేసి విజయేందర్ రెడ్డి..




ప్రజాపాలన గ్రామ సభలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి..

- రాష్ట్ర ప్రభుత్వం అందించే రైతు భరోసా..ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల అమలు..
- అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయన్న అదనపు కలెక్టర్..
- గ్రామ, వార్డు సభలలో నోటీసు బోర్డులలో ఉంచిన జాబితాలను సరిచూసుకోవాలని సూచన..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జనవరి 21:**దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అందించే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, సంక్షేమ పథకాల అమలు ప్రక్రియలో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కీసర మండలంలో రాంపల్లి దాయర గ్రామంలో మంగళవారం నిర్వహించిన గ్రామ సభలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్రెడ్డి పాల్గొన్నారు.. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. గతంలో దరఖాస్తు చేసుకోని వారు కంగారు పడవద్దని, ఇప్పుడు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. అంతే కాకుండా గ్రామ, వార్డు సభలలో నోటీసు బోర్డులలో ఉంచిన జాబితాలను ఒకసారి సరి చూసుకొని ఏవైన అభ్యంతరాలు ఉంటే గ్రామస్తులు, గ్రామ పెద్దలు అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు..ఈ కార్యక్రమంలో కీసర తహాసీల్దార్ అశోక్ కమార్, అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ రాజ్ కుమార్, ఎంపిఓ నందకిశోర్, పంచాయతీ సెక్రటరీ తిరుపతిరెడ్డి, విఆర్ఓ విజయ్, గ్రామస్తులు పాల్గొన్నారు.





# సిరిసిల్ల నేతన్నల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**హైదరాబాద్ పెన్ పవర్:** సిరిసిల్ల నేతన్నలకు ఇందిరా మహిళా శక్తి చీరల కోసం 4.24 కోట్ల మీటర్ల ఆర్డర్
ఇప్పటికే పెండింగ్ లో ఉన్న 500 కోట్ల బకాయిలు విడుదల. మంత్రి పొన్నం ప్రభాకర్ రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖసిరిసిల్ల చేనేత
కార్మికులకు ప్రజా పాలన ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం స్వయం సహాయక సంఘాలకు అందించే యూనిఫాం చీరల ఆర్డర్ ఇచ్చి పెద్ద ఎత్తున పని కల్పించిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు అందించే ఇంది రా మహిళా శక్తి పథకంలో భాగంగా అందరికీ ఒకే రంగు గల ఒక్కొకరికి ఒక్కో చీరను అందజేసేందుకు 4.24 కోట్ల మీటర్ల చీరల ఆర్డర్స్ అందజేసి నట్లు పేర్కొ న్నారు. ఏప్రిల్ 30 వ తేది లోపు ఈ చీరలు సిద్ధం కానున్నాయని ఆకాంక్షిం చారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభు త్వం సిరిసిల్ల కి 50 కోట్లతో యార్న్ బ్యాంక్
ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్కూల్ యూనిఫాం మరమగ్గాల సంఘా లకు 65.67 లక్షల మీటర్స్ ఆర్డర్ ఇచ్చామని గుర్తు చేశారు. ఇప్పటికే పెండింగ్ లో ఉన్న వివిధ శాఖలకు సంబంధించి 500 కోట్ల బకాయిలు విడుదల చేశామని తమ ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉందని
వెల్లడించారు. గత ప్రభుత్వం చేనేత కార్మికుల సమస్యలను విస్మరించి ందని బకాయిలు కూడా చెల్లించకుండా చేనేత కార్మికులను ఇబ్బందులకు గురి చేసిందని తెలిపారు.

# ఉప్పరపల్లి గ్రామసభలో పాల్గొన్న..మేడ్చల్ జిల్లా కలెక్టర్..

## ప్రభుత్వ పథకాలు నిరంతర ప్రక్రియ..భయాందోళన చెందవద్దు:కలెక్టర్ గౌతమ్..



మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు..






- **మేడ్చల్ జిల్లా తూంకుంట మున్సిపల్ ఉప్పరపల్లి రెంవ వార్డు గ్రామ సభలో పాల్గొన్న కలెక్టర్..**
- **షామీర్‌పేట్ మండలం బొమ్మరాశిపేట నిర్వహించిన గ్రామ సభలోనూ పాల్గొన్న కలెక్టర్ గౌతమ్..**
- **పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు రైతు భరోసా పథకం వర్తిస్తుంది..**
- **ఆత్మీయ భరోసాకు భూమిలేని నురుపేదలకి ఏడాదిలో 20 రోజులు పనిచేసిన వారు అర్హులు..**

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జనవరి 21:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అందించే ప్రభుత్వ పథకాల అమలుకై మేడ్చల్ జిల్లాలోని పలు గ్రామ సభలో కలెక్టర్ గౌతమ్ పాల్గొన్నారు..

రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల సంక్షేమ పథకాలకు, అర్హుల ఎంపిక కోసం నిర్వహిస్తున్న గ్రామ సభల్లో, వార్డు సభల్లో ప్రదర్శించిన జాబితాలను ఒకసారి సరి చూసుకోవాలని ఏవైన అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కలెక్టర్ సూచించారు.. మంగళవారం తూంకుంట మున్సిపాలిటి పరిధిలోని ఉప్పర్ పల్లి 2వ వార్డులో నిర్వహించిన వార్డు సభలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారికే కాకుండా, ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని వారికి ప్రభుత్వ పథకాలు అందించనున్నట్లు తెలిపారు.. కంగారు పడకుండా ఇప్పుడు నిర్వహిస్తున్న గ్రామసభలలో, వార్డు సభలలో కూడా దరఖాసు చేసుకోవచ్చని, ఇది నిరంతర ప్రక్రియగా కలెక్టర్ తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని కలెక్టర్ గౌతమ్ స్పష్టం చేశారు. అనంతరం శామీర్ పేట మండలంలోని బొమ్మరాశిపేటలో నిర్వహించిన గ్రామ సభలో కలెక్టర్ పాల్గొన్నారు. ముఖ్యంగా సాగుకు యోగ్యమైన భూములను పక్కాగా నిర్ధారించామని అన్నారు. పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి రూ.12 వేల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని తెలిపారు..

## భూమిలేని వ్యవసాయ కూలీలకు.. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా..

అదేవిధంగా సాగు భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రెండు విడతల్లో సాలీనా రూ.12 వేలు అందించడం జరుగుతుందన్నారు. ఎలాంటి సాగు భూమి లేకుండా, 2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసిన కుటుంబాలను అర్హులుగా గుర్తించామన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్ర పరిశీలన జరిపి, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులను నిర్ధారించామని తెలిపారు. ఈ మేరకు వివిధ పథకాల ద్వారా అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను గ్రామ సభలో అందరి సమక్షంలో చదివి వినిపించారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే గ్రామ సభ, వార్డు సభలలో అధికారుల దృష్టికి తీసుకురావలసిందిగా సూచించారు.. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాల కోసం అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. వాటిని సమగ్రంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు, అనవసర ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. గ్రామ సభలలో దరఖాస్తులు అందజేయవచ్చని, వీలుపడని వారు ఈ నెల 26 తరువాత ఎప్పుడైనా మండల

కార్యాలయాలలోని ప్రజా పాలన సేవా కేంద్రాలకు వెళ్లి సంబంధిత పత్రాలను జాతచేస్తూ దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలించి, అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట తహసీల్దారు యాదగిరి, తూంకుంట మున్సిపల్ కమీషనర్ వెంకట గోపాల్, ఎంపిడిఓ మమతా బాయి, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు





# సారీ.. క్షమించండి: నాగచైతన్య, శోభిత విడాకుల వ్యాఖ్యలపై వేణుస్వామి క్షమాపణ

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్: ప్రముఖ జ్యోతిష్యుడు వేణుస్వామి తెలంగాణ మహిళా కమిషన్ కు బహిరంగ క్షమాపణ చెప్పాడు. హీరో నాగచైతన్య, నటి శోభిత వైవాహిక జీవితంపై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకున్నట్లు ఆయన తెలిపారు. నాగచైతన్య, శోభితలు కూడా ఎక్కువ కాలం కలిసి ఉండరని.. ఇద్దరూ మళ్లీ విడాకులు తీసుకుంటారని గతంలో వేణు స్వామి చెప్పిన జోస్యం తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. కనీసం పెళ్లి కూడా కాకుండా విడాకులు తీసుకుంటారంటూ వేణుస్వామి చేసిన వ్యాఖ్యలపై పలువురు తీవ్రంగా మండిపడ్డారు. వేణు స్వామి కామెంట్స్‌పై ఆగ్రహం వ్యక్తం చేసిన ఫిలిం జర్నలిస్ట్ యూనియన్ అసోసియేషన్ సభ్యులు మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. వేణుస్వామి వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు వేణు స్వామికి తెలంగాణ ఉమెన్ కమిషన్ నోటీసులు జారీ చేసి విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. మహిళా కమిషన్ నోటీసులను సవాలు చేస్తూ వేణు స్వామి




హైకోర్టు ఆశ్రయించారు. అయితే.. హైకోర్టులో వేణుస్వామికి ఎదురు దెబ్బ తగిలింది. ఉమెన్ కమిషన్ ముందు విచారణకు హాజరు కావాల్సిందేనని హైకోర్టు తేల్చి చెప్పింది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో వేణి స్వామికి రాష్ట్ర మహిళా కమిషన్ మరోసారి నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలో 2025, జనవరి 21న వేణుస్వామి మహిళా కమిషన్ ముందు హాజరయ్యారు. హైదరాబాద్ లోని మహిళా కార్యాలయానికి వెళ్లి తన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా మహిళా కమిషన్ కు వేణుస్వామి బహిరంగా క్షమాపణ చెప్పడంతో పాటు.. నాగచైతన్య, శోభితాల వైవాహిక జీవితంపై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నట్లు తెలిపాడు. ఇలాంటి వ్యాఖ్యలు మళ్లీ పునరావృతం కావొద్దని ఈ సందర్భంగా వేణు స్వామిని మహిళా కమిషన్ హెచ్చరించింది.

# స్పెషల్ సీఎస్ రామకృష్ణారావుపై ప్రశ్నల వర్షం.. లోన్లు, డిజైన్లు, బడ్జెట్ చూట్టే క్వశ్చన్స్..!

## 24 ప్రశ్నలు!

**హైదరాబాద్ పెన్ పవర్:** కాళేశ్వరం కమిషన్ విచారణ వేగంగా సాగుతోంది. ఈ నెలాఖరు లోగా పూర్తి నివేదిక సిద్ధం చేయడమే లక్ష్యంగా కమిషన్ ముందుకు సాగుతోంది. ఇవాళ గత ప్రభుత్వంలో ఫైనాన్స్ స్పెషల్ సెక్రటరీ గా పనిచేసిన రామకృష్ణారావు కమిషన్ విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషన్ కాళేశ్వరం ప్యాకేజీలకు సంబంధించిన డిజైన్లు, కమిషన్ పేరిట తీసుకున్న అప్పులు, బడ్జెట్ తదితర అంశాలపై ఆయనను ప్రశ్నించింది. కార్పొరేషన్ కు నిధులు ఎలా సమకూర్చారని అడిగింది. రెవెన్యూ ఎలా జనరేట్ చేయాలనుకున్నారని, తీసుకున్న అప్పులు ఎలా చెల్లిస్తామని భావించారంటూ ప్రశ్నించింది. డిజైన్ల విషయంలో నిబంధనలు పాటించారా..? డిజైన్లకు ఎవరి బాధ్యత వహించాలన్న ప్రశ్నకు అంతా ప్రభుత్వానిదేనంటూ రామకృష్ణారావు సమాధానం ఇచ్చినట్టు సమాచారం. ప్రాజెక్టును తొందరగా కట్టినా నిబంధనలు పాటించలేదని కమిషన్ పేర్కొంది. రెవెన్యూ ఎలా జనరేట్ చేస్తారన్న ప్రశ్నకు పరిశ్రమలకు నీళ్లు అమ్మి తద్వారా వచ్చిన ఆదాయంతో చెల్లించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు చెప్పారు. ప్రాజెక్టుకు సంబంధించిన ఫైల్స్ ప్రాపర్‌గా క్యాబినెట్ ముందుకు రాలేదని కమిషన్



తెలిపింది.

నిబంధనలు పాటించని అంశాల రికార్డులను ఈ సందర్భంగా కమిషన్ రామకృష్ణారావుకు చూపించింది. మొత్తం 24 ప్రశ్నలను సంధించి సమాధానాలు రాబట్టింది కమిషన్. ఇదిలా ఉండగా రేపు అన్నారం బ్యారేజీ నిర్మించిన నవయుగ కంపెనీ ప్రతినిధులను విచారణకు పిలిచారు. ఈ సంస్థకు సంబంధించిన ముగ్గురిని కమిషన్ విచారించనుంది. ఎల్లుండి మేడిగడ్డ బ్యారేజీ నిర్మించిన ఎల్అండ్ కంపెనీ ప్రతినిధులను విచారించనుంది. మరుసటి రోజు సుందిళ్ల బ్యారేజీ కట్టిన ఆఫ్కాన్స్ కంపెనీ ప్రతినిధులను విచారణకు పిలవాలని భావిస్తోంది.

**కమిషన్**

**స్పెషల్ సీఎస్**

డిజైన్లలో నిబంధనలపైనా ప్రశ్నలు

ఆ బాధ్యత సర్కారుదే

రెవెన్యూ ఎలా జనరేట్ చేస్తారు

పరిశ్రమలకు నీళ్లు అమ్మి చేయాలనుకున్నం

కార్పొరేషన్ కు నిధులెలా సమకూర్చారు

ప్రభుత్వం గ్యారెంటీ తోనే లోన్స్ వచ్చాయి

ఆర్థిక పరమైన రికార్డులను మైంటైన్ చేయలే

ప్రాజెక్టుపై కోర్ కమిటీ రికార్డులు లేవు

తీసుకున్న అప్పునకు ఏటా ఎంత కడ్తున్నరు

ప్రిన్సిపల్ అమౌంట్ తో కలిపి రూ. 7300 కోట్లు

వడ్డీ ఎంత చెల్లిస్తున్నారు

9నుంచి 10.5 శాతం వడ్డీతో రీ పేమెంట్ చేస్తున్నాం

## జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వడం మా పార్టీకి గర్వ కరణం

బిజెపి ప్రధాన కార్యదర్శి రామచంద్ర

**హైదరాబాద్ పెన్ పవర్:** అక్కంతోట రామకృష్ణకు జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వడం మా పార్టీకే గర్వకారణం అని మండల ప్రధాన కార్యదర్శి రామచంద్రం ఆనందాన్ని వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ కార్యకర్త స్థాయి నుంచి జిల్లా స్థాయికి ఎదిగిన వ్యక్తి అక్కంతోట రామకృష్ణకు కర్నూలు జిల్లా బిజెపి అధ్యక్ష పదవిని ఇవ్వడం శుభ సూచికం అని ఈ పదవికి చాలా మంది పోటీని ఎదుర్కొని పదవిని స్వీకరించిన రామకృష్ణ సేవలు గుర్తించి బిజెపి పార్టీలో జిల్లా నాయకులు గౌరవనీయులైన హైకోర్టు న్యాయవాది పురుషోత్తం రెడ్డి ఆదేశాల మేరకు మండల నాయకులు అభినందనలతో కార్యకర్తలు ఆనంద ఉత్సవాలతో సంబరాలు చేసుకున్నారు.

## ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

**హైదరాబాద్ పెన్ పవర్::** పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయంలో సమావేశంలో ప్లాస్టిక్ కవర్ల ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ హరిప్రసాద్,అన్నారు.మంగళవారం

మున్సిపల్ కార్యాలయంలో కిరాణం షాప్ యజమానులు ఫ్యాన్సీ స్టోర్ యజమానులతో ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్ల వాడకం నిషేధానికి సహకరించాలని కోరారు.కవర్ల వినియోగం వలన ప్రజలు రోగాల బారిన పడుతున్నరని,రోడ్లపై పడిన ప్లాస్టిక్ కవర్లు తిని ఆవులు మరణిస్తున్నాయని అన్నారు.కావున ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాలని చెప్పడం తప్ప ప్లాస్టిక్ కవర్ల అమ్మే వారి పైన నగర పంచాయితీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో అని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

## ఆడుకుంటున్న రెండేళ్ల చిన్నారిపై పిచ్చికుక్క దాడి

**హైదరాబాద్ పెన్ పవర్:** నిర్మల్నిర్మల్ జిల్లా కేంద్రంలోని బుధవారపేట కాలనీలో ఇంటి వద్ద ఆడుకుంటున్న అల్ఫీషా అనే రెండేళ్ల బాలికపై పిచ్చికుక్క దాడి చేసింది. ఘటనలో బాలిక తల, చెవులు, ముక్కు దగ్గర గాయలు కావడంతో నిర్మల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పట్నంలో కుక్కల బెడద అరికట్టాలని సంబంధిత అధికారులను ప్రజలు కోరుతున్నారు

## జిల్లా వ్యాప్తంగా గ్రామ, వార్డు సభలు

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డు సభలు కొనసాగుతున్నాయి. 4 పథకాలకు దరఖాస్తుల స్వీకరణ, లబ్ధిదారుల ఎంపికను చేపడుతున్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలకు దరఖాస్తులు స్వీకరించి గ్రామసభల్లోనే లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. ఈ నెల 24 వరకు ఇవి కొనసాగనున్నాయి. గ్రామసభల్లో ప్రభుత్వ సంకల్పం, పథకాల వివరాలను ప్రజలకు తెలియజేసి అభిప్రాయాలను సేకరిస్తున్నారు.

## కదిరి నరసింహస్వామిని దర్శించుకున్న ఎస్టీ కమిషన్ సభ్యుడు

**హైదరాబాద్ పెన్ పవర్:** కదిరి పట్టణంలో వెలసిన శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామిని జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాతు హుస్సేన్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జాతు హుస్సేన్ కు ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి స్వామి వారి దర్శనం చేయించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఒత్తిడి నీ తగ్గించేది చాక్లెట్

రచయిత యండమూరి వీరేంద్రనాథ్

**హైదరాబాద్ పెన్ పవర్:**మానసిక ఒత్తిడిని తగ్గించే విధంగా చాక్లెట్లను తయారు చేయడం అభినందనీయమని ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్ అన్నారు. జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 36 లోని దసపల్ల హోటల్ లో హెటాఫీ డైమండ్ క్యాండి నీ ఆయన ప్రముఖ వైద్యురాలు పద్మశ్రీ మంజుల అనగాని తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యండమూరి మాట్లాడుతూ ప్రస్తుత మార్కెట్లో ఆరోగ్యాలను పాడుచేసే, చెడగొట్టే ఆహార పదార్థాలు తయారవుతున్నాయని అలాంటివి కాకుండా ముఖ్యంగా పిల్లలు ఎక్కువగా ఇష్టంగా తినే చాక్లెట్లను ఆరోగ్యాలను పాడు చేసే విధంగా కాకుండా మెరుగుపరిచే విధంగా తయారు చేయడం నిజంగా అభినందనీయం అన్నారు. హెటాఫీ క్యాండీ అధినేత ఎస్. సృజన్ మాట్లాడుతూ ప్రధాని మోడీ మేక్ ఇన్ ఇండియా పిలుపు మేరకు ప్రపంచ స్థాయి చాక్లెట్ లను దేశం మొత్తం అందించేందుకు ఉత్పత్తి చేస్తున్నామని అన్నారు. కాన్ఫెక్షనరీ రంగంలో స్వదేశీ ఉత్పాదనగా ఇప్పటికే హెటాఫీ క్యాండీ గుర్తింపు పొందిందని అన్నారు. ఈ క్యాండీ పై క్లినికల్ ట్రయల్స్ జరిగి యూఎస్ఏ నుంచి ఎఫ్డియే అప్రూవల్ కూడా పొందిందని తెలిపారు.

ప్రతిరోజు ఓ క్యాండీ తినే వాళ్ళకి గ్యాస్ట్రిక్, బ్లోటింగ్ వంటి సమస్యలు తొలగిపోతాయని అన్నారు.

## టీడీపీ జిల్లా విస్తృత స్థాయి సమావేశం.

**హైదరాబాద్ పెన్ పవర్:**విజయనగరం జిల్లా టీడీపీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున ఆధ్వర్యంలో జిల్లా విస్తృత స్థాయి సమావేశం జరిగింది ఈ కార్యక్రమానికి విజయనగరం ఇంఛార్జ్ మంత్రి వంగలపూడి అనిత, మంత్రి కొండపల్లి శ్రీనివాస్,ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, టీడీపీ నాయకులు హాజరయ్యారు.

హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు క్రమశిక్షణకు మారుపేరు. గత ప్రభుత్వంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు అనేక ఇబ్బందులు పడ్డారు. గత పాలనలో సమస్యలపై విరోచితంగా పోరాటం చేసాం. గత ఐదు సంవత్సరాలు నిరంకుశ పాలన జరిగింది. ప్రతీ నియోజకవర్గంలో కూడా కార్యకర్తలు అత్యధిక మెజార్టీతో గెలిపించారు. టిడిపి నాయకులకు,కార్యకర్తలకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. గత ఐదు సంవత్సరాలు అన్ని వ్యవస్థలను నాశనం చేసారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం సహకారంలో రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. రాష్ట్రంలో ఆర్థిక పరమైన ఇబ్బందులు ఉన్నా,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిపాలన జరుగుతుంది. కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుంది. త్వరలో విజయనగరం జిల్లా టిడిపి పార్టీ కార్యాలయం నిర్మాణం జరగబోతుంది. విజయనగరం వెనుకబడిన జిల్లా అనే పదాన్ని తీసేయండి. ఈ జిల్లాలో అనేక సహజ వనరులు ఉన్నాయి. అభివృద్ధి జరుగుతున్న జిల్లాగా మార్చుదాం. చంద్రబాబు నాయుడు చేతులు మీదగా శంకుస్థాపన జరిగితే-ఆయన చేతుల మీదగానే ప్రారంభోత్సవాలు జరుగుతున్నాయని అన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు ఎక్కువుగా చేసిన వారిని సభలో సత్కరించారుర.

## పదవ తరగతి విద్యార్థనిపై లైంగిక దాడి

**హైదరాబాద్ పెన్ పవర్:** అన్నమయ్య జిల్లా రాయచోటిలో దారుణం జరిగింది. పదో తరగతి చదువుతున్న బాలిక పై ల్యాబ్ టెక్నీషియన్ విజయ్ కుమార్ లైంగిక దాడి చేసాడు. దాంతో సదరు విద్యార్థిని గర్భం దాల్చింది. ఏడవ నెలలో ఓ ప్రవేటు ఆస్పత్రి లోని ఓ నర్సు సాయంతో అబార్షన్ చేయించాడు విజయ్ కుమార్. బాలిక కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు పోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు విజయ్ కుమార్ని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు.

# ఎంపీ ఈటలపై ఏకశిలా నగర్ వెంచర్ నిర్వాహకుల ఆగ్రహం

**మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ పరిధిలో ఘటన**

**రియల్ ఎస్టేట్ కు చెందిన వ్యక్తిపై చేయిచేసుకున్న ఈటల**

**ఈటల వాస్తవాలు తెలుసుకోవాలన్న వెంచర్ నిర్వాహకులు**

**భూ యజమానులమైన తమను బ్రోకర్లుగా చిత్రీకరిస్తున్నారని ఆగ్రహం**



**హైదరాబాద్ పెన్ పవర్:**మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ పరిధిలో రియల్ ఎస్టేట్ రంగానికి చెందిన ఓ వ్యక్తిపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ చేయిచేసుకోవడం తెలిసిందే. ఇళ్ల స్థలాల సొంతదారులను ఇబ్బంది పెడతావా అంటూ ఈటల ఆ వ్యక్తి చెంప చెళ్లుమనిపించారు. అయితే, ఎంపీ తీరును ఏకశిలానగర్ వెంచర్ నిర్వాహకులు తప్పుబట్టారు. ఎంపీ దురుసుగా వ్యవహరించారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈటలపై పోలీసులకు ఫిర్యాదు చేశామని వెల్లడించారు. ఏకశిలానగర్ భూములకు తాము యజమానులమని, తమ వద్ద వెంచర్ కు సంబంధించిన అన్ని పత్రాలు ఉన్నాయని వారు స్పష్టం చేశారు. అన్ని కోర్టుల్లోనూ తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందని వెల్లడించారు. భూ యజమానులమైన తమను బ్రోకర్లుగా చిత్రీకరిస్తున్నారని మండిపడ్డారు. ఎంపీ ఈటల రాజేందర్ వాస్తవాలు తెలుసుకుంటే బాగుంటుందని వెంచర్ నిర్వాహకులు హితవు పలికారు.

# తప్పిన పింఛన్ కష్టాలు!

**హైదరాబాద్ పెన్ పవర్:**వివిధ కారణాలతో ప్రతి నెల కొందరు లబ్ధిదారులు ఎన్టీఆర్ భరోసా పింఛన్ అందుకోలేకపోతున్నారు ఇలాంటి వారితో పాటు పింఛన్ దారులందరికీ కూటమి ప్రభుత్వం తీపి కబురు అందించిందని బద్వేల్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మండల క్లస్టర్ ఇంచార్జ్ బిజీ వేముల రామచంద్రారెడ్డి అన్నారు. వరుసగా రెండు నెలలు తీసుకోకపోయినా మూడోనెలతో కలిపి మొత్తం తీసుకునేలా వెసులుబాటు కూటమి ప్రభుత్వం కల్పించింది కూటమి ప్రభుత్వం ఏర్పడగానే పింఛన్ మొత్తాన్ని3 వేల నుంచి 4 వేలకు పెంచింది ఏప్రిల్ నుంచి జూన్ వరకు కలిపి జూలైలో లబ్ధిదారులకు 7 వేలు అందించింది. విభిన్న ప్రతిభావంతులకు 6 వేలు వ్యాధిగ్రస్తులకు తీవ్రత మేరకు 10 వేలు,15 వేలు అందజేస్తుంది. ఎన్నికల్లో హామీ ఇవ్వకున్నా వలస కూలీల కష్టాలను గుర్తించిన ప్రభుత్వం మూడు నెలలకు ఒకేసారి లబ్ధి పొందడానికి అవకాశం కల్పించింది 2019లో ఏర్పడిన వైకాపా ప్రభుత్వం మూడు నెలలకోసారి పింఛన్ పొందే విధానాన్ని రద్దు చేసింది. జీవనోపాధి నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్ళిన వారు చికిత్స కోసం ఆసుపత్రులకు వెళ్లిన లబ్ధిదారులు ఆ నెలలో సొమ్ము వదులుకోవాల్సి వచ్చేది. దీన్ని కూటమి ప్రభుత్వం పున రుద్దరిస్తూమార్గదర్శకాలు జారీ చేసింది తక్షణం వీటిని అమలు చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించింది. కడప జిల్లా వ్యాప్తంగా7 నియోజకవర్గాల్లో2,58,918 మంది పింఛన్దారులకు కోట్లు రు11,041.88 లక్షలు ప్రభుత్వం ప్రతినెల అందించనుంది అన్నారు. అలాగే బద్వేల్ నియోజకవర్గం లోని అర్బన్ రూరల్ ప్రాంతాల్లో వివిధ21 రకాల పింఛన్లు37,384 మంది పింఛన్దారులకు కోట్ల రు 15,91.09 లక్షలు పొందుతున్నారన్నారు.

**మార్గదర్శకాలు ఇలా:’**

ఇటీవల మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి సూచన మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెలలో పింఛన్ అందుకొని లబ్ధిదారులకు జనవరిలో రెండు నెలలు కలిపి మొత్తం చెల్లించనున్నారు. డిసెంబర్, జనవరిలో సొమ్ము తీసుకొని వారికి వరుసగా మూడు నెలల పాటు లబ్ధి పొందని వారిని శాశ్వత వలసదారులుగా గుర్తించి పింఛన్ నిలిపివేస్తారు. శాశ్వత వలసదారులు గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది ఎంపీడీవోలు ద్వారా పింఛన్ నిలిచిన మూడు నెలల్లోపు పునరుద్ధరించడానికి దరఖాస్తు చేసుకోవచ్చు.వారికి బకాయిలు అందజేయకుండా ప్రభుత్వం అనుమతించిన నెల నుంచి పింఛన్ అందజేస్తారు.

**సద్వినియోగం చేసుకోవాలి:**

ఉపాధి నిమిత్తం వలస వెళ్లేవారు ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవహరించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మూడు నెలల కొక సారీ పింఛన్ తీసుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించిందని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని రామచంద్రారెడ్డి కోరారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడుపాలి

**హైదరాబాద్ పెన్ పవర్:**ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడుపాలని, హెల్మెట్ తప్పనిసరి ధరించి ప్రాణాలు రక్షించుకోవచ్చని బుగ్గారం సబ్ ఇన్స్పెక్టర్ మాడ శ్రీధర్ రెడ్డి అన్నారు.త్రిబుల్ రైడ్, మద్యం తాగి, సెలఫోన్ మాట్లాడుతూడ్రైవింగ్ చేయకూడదని సూచించారు.రోడ్డు భద్రతా మాసం సందర్భంగా మంగళవారం ఎస్సై శ్రీధర్ రెడ్డి బుగ్గారం మండలంలోని చందయ్యాపల్లెలో రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించి ప్రజలకు అవగాహనా కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నట్లయితే నేరాలు నియంత్రించవచ్చని తెలిపారు.గ్రామాల్లో దొంగతనాలు, మరే ఇతర నేరాలు జరిగిన సీసీ కెమెరాల ఏర్పాటుతో వాటిలో నిక్షిప్తమైన ఆధారాలతో వ్యక్తులను గుర్తించి పట్టుకోవచ్చని ఎస్సై తెలిపారు.మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని పేరెంట్స్ కు సూచించారు.మైనర్లు వాహనాలు నడిపితే ప్రమాదాలు జరిగినట్లయితే పేరెంట్స్ బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.

వాహనాధారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి డ్రైవింగ్ చేయాలనీ ఎస్సై శ్రీధర్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎన్నం కిషన్ రెడ్డి, రాచెర్ల మల్లయ్య,మ్యాకల భీమేష్, బియ్యాల మల్లయ్య, లక్ష్మారెడ్డి,వెంకటేష్,కొండ్ర లక్ష్మణ్,కొమురయ్య,చల్ల తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాటీ లివర్ సమస్యకు దూరంగా ఉండాలంటే... ఏ పండ్లు తీసుకోవాలో తెలుసా?

- **అధిక కొవ్వులు, జంక్ ఫుడ్, ఆల్కాహాల్ వల్ల పెరిగిపోతున్న ఫ్యాటీ లివర్ బాధితులు**
- **శరీరానికి వ్యాయామం లేకపోవడం కూడా దీనికి కారణమే...**
- **కొన్ని రకాల పండ్లు తీసుకుంటే ఫ్యాటీ లివర్ సమస్యకు దూరంగా ఉండవచ్చని చెబుతున్న నిపుణులు**



**హైదరాబాద్ పెన్ పవర్:**ఇటీవలి కాలంలో ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడుతున్న వారి సంఖ్య పెరిగింది. చాలా మందిలో ఈ సమస్య ఉన్నా... స్వల్ప లక్షణాలతో గుర్తించలేరు. సమస్య ముదిరే సరికి కాలేయం దెబ్బతినడం మొదలవుతుంది. అధిక కొవ్వులు ఉండే ఆహారం, జంక్ ఫుడ్, ఆల్కాహాల్ అలవాటు వంటివి ఫ్యాటీ లివర్ సమస్యకు దారితీస్తాయి. శరీరానికి వ్యాయామం లేకపోవడం కూడా ఈ సమస్యను పెంచుతుంది. ఈ క్రమంలోనే కొన్ని రకాల పండ్లు తరచూ తీసుకోవడం వల్ల ఫ్యాటీ లివర్ సమస్యకు దూరంగా ఉండవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

**అవకాడో**

వీటిలో ఆరోగ్యకరమైన ఒమెగా – 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. దీనితోపాటు మన కాలేయం సమర్థవంతంగా పనిచేసేందుకు, శరీరంలో ఇన్ ఫ్లమేషన్ ను తగ్గించేందుకు తోడ్పడే రసాయన సమ్మేళనాలు కూడా వీటిలో ఎక్కువ. ఇవి కాలేయ కణాలు దెబ్బతినకుండా కాపాడతాయని నిపుణులు చెబుతున్నారు.

**బొప్పాయి**

వీటిలో అద్భుతమైన జీర్ణ సంబంధిత ఎంజైములు ఉంటాయని... అవి జీర్ణశక్తిని పెంచడంతోపాటు కాలేయాన్ని రక్షిస్తాయని నిపుణులు చెబుతున్నారు. శరీరంలో విష పదార్థాలను తొలగించడంలో, పోషకాలను శరీరం బాగా సంగ్రహించడంలో బొప్పాయి బాగా పనిచేస్తుందని వివరిస్తున్నారు.

**దానిమ్మ**

దానిమ్మలో పాలిఫెనాల్స్ గా పిలిచే రసాయన సమ్మేళనాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి కాలేయం దెబ్బతినకుండా కాపాడుతాయి. కాలేయం చుట్టూ కొవ్వు చేరకుండా అడ్డుకుంటాయి. మొత్తం శరీర ఆరోగ్యానికి కూడా బాగా తోడ్పడుతాయని నిపుణులు పేర్కొంటున్నారు.

**నారింజ, నిమ్మ జాతి పండ్లు**

వీటిలో విటమిన్ సి ఎక్కువ. విటమిన్ సి శరీరంలో విష పదార్థాలను బయటికి పంపడంలో కాలేయానికి తోడ్పడుతుందని నిపుణులు చెబుతున్నారు. అదే సమయంలో ఇన్ ఫ్లమేషన్ ను తగ్గిస్తుందని, దీనివల్ల కాలేయం సమర్థవంతంగా పనిచేస్తుందని వివరిస్తున్నారు.

**పుచ్చకాయ (వాటర్ మెలన్)**

వీటిలోనూ యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ. కాలేయం నుంచి విష పదార్థాలను బయటికి పంపించి, సమర్థవంతంగా పనిచేసేందుకు ఇవి తోడ్పడతాయి. శరీరంలో నీటి శాతం తగిన స్థాయిలో ఉండేలా చూస్తాయని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

**బెర్రీ జాతి పండ్లు (బ్లూబెర్రీస్, స్ట్రాబెర్రీస్...)**

బెర్రీ జాతి పండ్లలో విభిన్నమైన యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీరంలో ఆక్సిడేటివ్ స్ట్రెస్ ను, ఇన్ ఫ్లమేషన్ ను తగ్గిస్తాయి. ఇదే సమయంలో కాలేయం సమర్థవంతంగా విష పదార్థాలను వడగట్టేందుకు తోడ్పడతాయి.

**యాపిల్స్, మామిడి పండ్లు...**

వీటిలో విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ. ఇవి కాలేయం పనితీరును మెరుగుపరుస్తాయి. దాని చుట్టూ కొవ్వు చేరకుండా నియంత్రిస్తాయి. ఫ్యాటీ లివర్ సమస్యను అరికడతాయని నిపుణులు వివరిస్తున్నారు.

**ఈ అంశాలు గుర్తుంచుకోండి**


పండ్లు ఏవైనా సరే ఆరోగ్యకరమే అయినా... షుగర్ వంటి సమస్యలతో బాధపడుతున్నవారు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అందువల్ల వైద్యుల సలహా తీసుకోవడం మంచిదని పేర్కొంటున్నారు.


# పీక్కుతింటారా.. పాపిస్టోల్లారా : స్కూల్ ఫీజు కట్టలేదని టాయిలెట్ దగ్గర నిలబెట్టారు : అవమానంతో చిన్నారి ఆత్మహత్య




**హైదరాబాద్ పెన్ పవర్:**పిల్లలు ఉన్నత స్థానాలకు ఎదగాలని అప్పో, సొప్పో చేసి మరీ లక్షల్లో ఫీజులు కట్టి స్కూళ్లకు పంపుతుంటారు తల్లిదండ్రులు. తల్లిదండ్రుల బలహీనతను క్యాష్ చేసుకునేందుకు రకరకాల పేర్లతో లక్షల్లో దండుకుంటున్నాయి ప్రైవేట్ స్కూళ్లు. అడ్మిషన్ టైంలో సాంప్రదాయినీ.. సుద్దపూసని అన్నట్లు వ్యవహరించే స్కూల్ యాజమాన్యాలు.. ఒక్కసారి పిల్లలను స్కూల్లో చేర్చాక అసలు రూపం బయటపెడుతుంటాయి. స్కూల్ ఫీజు వసూలు చేయటం కోసం లోన్ రికవరీ ఏజెంట్ల కంటే దారుణంగా వ్యవహరిస్తుంటారు.. గుజరాత్ లోని సూరత్ లో జరిగిన ఈ ఘటనే ఇందుకు నిదర్శనం. సూరత్ లో స్కూల్ ఫీజు కట్టలేదని విద్యార్థినిని రెండురోజుల పాటు టాయిలెట్ దగ్గర నిలబెట్టింది ఓ ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం.. దీంతో మనస్తాపం చెందిన విద్యార్థిని ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మంగళవారం ( జనవరి 21, 2025 ) జరిగిన ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలిలా ఉన్నాయి.. సూరత్ లోని గోదాదర ప్రాంతంలో ఉన్న ఆదర్శ్ పబ్లిక్ స్కూల్లో 8వ తరగతి చదువుతోంది భావన అనే విద్యార్థిని. ఆమె తల్లిదండ్రులు సకాలంలో స్కూల్ ఫీజు చెల్లించకపోవడంతో భావనను పరీక్షకు అనుమంతించకుండా... రెండురోజుల పాటు టాయిలెట్ దగ్గర నిలబెట్టింది యాజమాన్యం. దీంతో మనస్తాపం చెందిన భావన తల్లిదండ్రులు వ్యాపారం నిమిత్తం బయటకు వెళ్లిన సమయంలో ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.ఫీజు కట్టడం ఆలస్యమైతే పిల్లలను ఇంతలా అవమానిస్తారా అంటూ స్కూల్ యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు తల్లిదండ్రులు. అల్లారు ముద్దుగా పెంచుకున్న కూతురు మృతి చెందటంతో ఆమె కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది.ప్రైవెట్ స్కూళ్ల దోపిడీకి అడ్డుకట్ట వేయాలని.. ఫీజు కోసం అమానుషంగా వ్యవహరించి బాలిక ప్రాణాలు బలిగొన్న ఆదర్శ్ స్కూల్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు నెటిజన్స్.

# 12 ఏళ్ల కుర్రాడికి గుండెపోటు.. ఆసుపత్రికి తీసుకెళ్లేలోగా మృతి





**సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ లో ఘటన**

**హైదరాబాద్ పెన్ పవర్:** గుండెపోటుతో 12 ఏళ్ల బాలుడు నితిన్ మృతి చెందాడు. ఈ హృదయ విదారక ఘటన సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ఇందిరా కాలనీలో మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం... ఇందిర కాలనీలో నివసిస్తున్న జయమ్మ కుమారుడు నితిన్ పట్టణంలోని ఓ ప్రైవేట్ స్కూల్లో ఏడవ తరగతి చదువుతున్నాడు. మంగళవారం ఉదయం నిద్ర లేచిన నితిన్ స్కూలుకు రెడీ అయి టీ బ్రెడ్ తో బ్రేక్ ఫాస్ట్ చేశాక శ్వాస సరిగ్గా రావట్లేదని తల్లితో చెప్పాడు.వెంటనే నితిన్ ను దగ్గర్లోని ప్రైవేట్ హాస్పిటల్ కు తీసుకెళ్లగా బాలుడు గుండెపోటుతో అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. ఒక్కసారిగా ఆ కుటుంబం ఉలిక్కిపడి కన్నీరు మున్నీరయ్యారు. ఎప్పుడు చురుగ్గా ఆరోగ్యంగా ఉండే కొడుకు సడన్ గా మృతి చెందడంతో ఆ తల్లి గుండెలు బాదుకుంది. ఆసుపత్రి ప్రాంగణం శోకసంద్రంలో మునిగిపోయింది. నితిన్ మృతి చెందడంతో ఇందిరా కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం... ఈ నెల 24 వరకు గ్రామసభలు

- తెలంగాణవ్యాప్తంగా కొనసాగుతున్న గ్రామసభలు
- రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తులు
- గ్రామ సభల్లోనే లబ్ధిదారులను ఎంపిక చేయనున్న ప్రభుత్వం



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేయడానికి తెలంగాణవ్యాప్తంగా గ్రామ, వార్డు సభలు జరుగుతున్నాయి. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు... ఈ నాలుగు పథకాలకు దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. దరఖాస్తులను స్వీకరించి గ్రామసభల్లోనే లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు.దరఖాస్తుల స్వీకరణ కోసం ఈ నెల 24వ తేదీ వరకు గ్రామ సభలు, వార్డు సభలు కొనసాగనున్నాయి. గ్రామసభల్లో ప్రభుత్వ సంకల్పం, పథకాల వివరాలను ప్రజలకు తెలిపి అభిప్రాయాలను సేకరిస్తున్నారు. ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం వార్డు సభలు ప్రారంభం కావాల్సి ఉంది. జీహెచ్ఎంసీ పరిధిలో లబ్ధిదారుల ఎంపిక కోసం అధికారుల సర్వే ఇంకా పూర్తి కాలేదు. ఈ సర్వే పూర్తయ్యాక ఫిబ్రవరి 1 నుంచి వార్డు సభలను నిర్వహించనున్నారు.

## వారి మనోవేదనలే మీ సర్కారుకు మరణ శాసనం రాస్తాయి: కేటీఆర్

- ఒకే రోజున నలుగురు రైతులను ప్రభుత్వం పొట్టన పెట్టుకుందన్న కేటీఆర్
- ఇది రైతులను ఆదుకునే సంక్షేమ ప్రభుత్వం కాదని విమర్శ
- కాంగ్రెస్ కాదు ఇది ఖూనీకోర్ అని మండిపాటు

**హైదరాబాద్ పెన్ పవర్:**కాంగ్రెస్ ప్రభుత్వంలో రోజురోజుకు రైతుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు గుప్పించారు. తెలంగాణలో రైతు రాజ్యం లేదని... రైతు వంచన ప్రభుత్వం పాలిస్తోందని మండిపడ్డారు. ఒకే రోజున నలుగురు రైతులను రేవంత్ ప్రభుత్వం పొట్టన పెట్టుకుందని అన్నారు.

"ఒకే రోజు నలుగురిని పొట్టన పెట్టుకున్న ప్రభుత్వమిది! రైతు రాజ్యం కాదిది... రైతు వంచన కొనసాగిస్తున్న రాజ్యమిది!
ముమ్మాటికీ రైతులను ఆదుకునే సంక్షేమ ప్రభుత్వం కాదిది... తోడేళ్లలా ప్రాణం తీసే క్రూరత్వాన్ని నింపుకున్న ఇందిరమ్మ రాజ్యమిది!
కాంగ్రెస్ కాదు ఇది ఖూనీకోర్
ఆత్మహత్యలు కాదివి ముమ్మాటికి మీరు చేసిన హత్యలు
రుణమాఫీ చేయకుండా తీసిన ప్రాణాలు
రైతుబంధు వేయకుండా చేసిన ఖూనీలు
ఆ కుటుంబాల మనోవేదనలే మీ సర్కారుకు మరణ శాసనం రాస్తాయి. వారి కన్నీళ్లే కపట సర్కార్ ను కూల్చి వేస్తాయి" అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

# సైఫ్ అలీఖాన్‌పై దాడికి పాల్పడిన వ్యక్తి బంగ్లాదేశ్ నుంచి ఎలా వచ్చాడు?... ఆసక్తికర విషయాలు వెల్లడించిన పోలీసులు


- మేఘాలయలోని ఓ నదిగుండా భారత్‌లోకి చొరబడిన నిందితుడు
- భారత్‌లోకి వచ్చాక బిజోయ్ దాస్‌గా పేరు మార్చుకున్న వైనం
- మరో వ్యక్తి పేరు మీద సిమ్ కార్డు
- ఆధార్ కార్డు తీసుకోవడానికి ప్రయత్నించి విఫలం



**హైదరాబాద్ పెన్ పవర్:**బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దాడికి పాల్పడిన నిందితుడి గురించి పోలీసులు మరిన్ని ఆసక్తికర విషయాలను వెల్లడించారు. నిందితుడిని బంగ్లాదేశ్‌కు చెందిన 30 ఏళ్ల మహ్మద్ షరీఫుల్ ఇస్లాం షెహజాద్‌గా పోలీసులు గుర్తించారు. అతను బంగ్లాదేశ్ నుంచి భారత్‌లోకి ఎలా వచ్చాడు? ఏం చేశాడనే విషయాలను విచారణలో గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. మహ్మద్ షరీఫుల్ ఏడు నెలల క్రితం మేఘాలయలోని డౌకీ నదిగుండా భారత్‌లోకి అక్రమంగా జొరబడినట్లు గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. భారత్‌లోకి వచ్చాక తన పేరును బిజోయ్ దాస్‌గా మార్చుకున్నాడని వెల్లడించారు. పశ్చిమ బెంగాల్‌లో కొన్ని వారాలు ఉన్నాడని, ఆ తర్వాత ఉద్యోగం కోసం ముంబై వచ్చినట్లు చెప్పారు.
ముంబైకి రావడానికి ముందు బెంగాల్‌లో ఓ వ్యక్తికి చెందిన ఆధార్ కార్డును ఉపయోగించి సిమ్ కార్డును తీసుకున్నాడు. దీంతో మహ్మద్ షరీఫుల్ ఇస్లాం షెహజాద్ ఉపయోగించిన సిమ్ కార్డు బెంగాల్‌కు చెందిన మరో వ్యక్తి పేరు మీద ఉంది. భారత్‌లోనే ఉంటున్నట్లు ఆధార్ కార్డు కూడా తీసుకోవాలని ప్రయత్నించి విఫలమయ్యాడని పోలీసులు తెలిపారు
అతని ఫోన్ కాల్ డేటాను పరిశీలించగా బంగ్లాదేశ్‌కు చాలాసార్లు ఫోన్ చేసినట్లు గుర్తించారు. బంగ్లాదేశ్‌లోని కుటుంబ సభ్యులకు అతను ఫోన్ చేసి ఉంటాడని అనుమానిస్తున్నారు.
2024 జూన్‌లో నిందితుడు ఓ మ్యాన్ పవర్ ఏజెన్సీ యజమాని జితేందర్ పాండే ద్వారా ఓ పబ్‌లో హౌస్ కీపింగ్ ఉద్యోగంలో చేరాడని తెలిపారు. అయితే జితేందర్ పాండేకు నిందితుడు బంగ్లాదేశ్ నుంచి చొరబడిన వ్యక్తిగా తెలియదన్నారు. అగస్ట్‌లో దొంగిలిస్తూ పబ్ యాజమాన్యానికి పట్టుబడటంతో ఆ ఉద్యోగం కూడా పోయినట్లు చెప్పారు.
దీంతో మరో రెస్టారెంట్‌లో చేరాడని, అయితే ఉద్యోగంలో చేరడానికి ఆధార్ కార్డు కావాలని రెస్టారెంట్ యాజమాన్యం పలుమార్లు అడిగిందని వెల్లడించారు. ఆధార్ సహా తన డాక్యుమెంట్లు పోయాయని అతను నమ్మబలికినట్లు చెప్పారు.
ఈ నెల 16న ముంబైలోని సైఫ్ అలీఖాన్ ఇంటికి చోరీ కోసం వెళ్లిన ఈ బంగ్లాదేశీ... తనను అడ్డుకున్న సైఫ్ అలీఖాన్‌పై కత్తితో పొడిచాడు. దీంతో సైఫ్ అలీఖాన్ గత ఐదు రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొంది ఈరోజు డిశ్చార్జ్ అయ్యారు.

# చికిత్స కోసం వెళితే నర్సులు తిట్టారని ఆసుపత్రిలోనే రోగి ఆత్మహత్య

- ప్రభుత్వ ఆసుపత్రి బాత్రూమ్ లో ఉరేసుకున్న మహిళ
- మహబూబ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఘటన
- నర్సులే కారణమని ఆరోపిస్తున్న మేనల్లుడు.. దర్యాప్తు చేస్తున్న పోలీసులు



**హైదరాబాద్ పెన్ పవర్:**జ్వరంతో బాధపడుతున్న ఓ మహిళ చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో చేరింది.. ఉదయం బాత్రూమ్ కు వెళ్లిన ఆ పేషెంట్ లోపల ఉరివేసుకుంది. ఆసుపత్రి సిబ్బంది గుర్తించేలోపే ఊపిరి ఆడక ప్రాణాలు కోల్పోయింది. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో మంగళవారం చోటుచేసుకుందీ విషాదం. సోమవారం రాత్రి నర్సులు దూషించడంతో తీవ్ర మనస్తాపానికి గురై బలవన్మరణానికి పాల్పడిందంటూ మృతురాలి బంధువులు ఆరోపిస్తున్నారు. బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.బాధితుల వివరాల ప్రకారం.. దామరగిద్ద మండలం కందన్ పల్లి గ్రామానికి చెందిన నారమ్మ తీవ్ర జ్వరంతో బాధపడింది. సోమవారం సాయంత్రం నారమ్మ మేనల్లుడు నరేష్ ఆమెను మహబూబ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాడు. వైద్య పరీక్షల తర్వాత డాక్టర్లు నారమ్మను ఇన్ పేషెంట్ గా చేర్చుకున్నారు. రాత్రిపూట విధుల్లో ఉన్న నర్సులు వైద్య సేవలందించే క్రమంలో నారమ్మను దుర్భాషలాడారని, దీంతో నారమ్మ తీవ్ర మనస్తాపం చెందిందని నరేష్ తెలిపాడు.
మంగళవారం ఉదయం బాత్రూమ్ కు వెళ్లిన నారమ్మ ఎంతకీ తిరిగిరాలేదని, దీంతో లోపలికి వెళ్లి చూడగా చున్నీతో మెడకు ఉరి బిగించుకుని వేళాడుతోందని అన్నాడు. వెంటనే కిందకు దించి ఎమర్జెన్సీ వార్డుకు తరలించామని, వైద్యులు పరీక్షించి నారమ్మ అప్పటికే చనిపోయిందని చెప్పారన్నాడు. నారమ్మ మరణానికి నర్సులే కారణమని నరేష్ ఆరోపించాడు. ఈమేరకు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు దర్యాప్తు చేస్తున్నారు.